


# సూర్య
నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 28 నవంబర్ 2024 4 పేజీలు




### విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం అందించాలి

### - కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మంచి విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం మధ్యాహ్నం సారంపల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ సందర్శించారు. తొలుత కలెక్టరుకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. రెసిడెన్షియల్ స్కూల్, కాలేజి లో విద్యార్థుల సంఖ్య, విద్యాబోధన అంశాలను ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., విద్యార్థులకు మంచి విద్య, మంచి భోజనం మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. హాస్టల్ పరిసరాలను (మిగతా 2లో)









### ప్రధాని మోడీతో కామారెడ్డి అభివృద్ధి విషయంలో చర్చించిన

# కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి తో సహా తెలంగాణ బిజెపికి చెందిన 8 మంది లోక్ సభ ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ఒక ఎమ్మెల్సీ సహా పలువురు బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కలిశారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం... కీలకమైన రాష్ట్ర సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు అవకాశాలపై చర్చించింది. తెలంగాణకు చెందిన (మిగతా 2లో)



### లింగంపేటలో షార్ట్ సర్క్యూట్‌తో

# రెండు ఇల్లు దగ్ధం

### - 4 లక్షల ఆస్తి నష్టం

**సూర్య,లింగంపేట్**

విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన ఘటన లింగంపేట్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన గుండె బాలకిషన్, స్వామిలకు చెందిన నివాసగృహాలు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు.వారు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మంగళవారం రాత్రి ఇంట్లో (మిగతా 2లో)



### 108 అంబులెన్స్‌లో ప్రసవం..

# తల్లి బిడ్డ క్షేమం

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన, సావిత్రి వయస్సు 26 ఆమెకి పురిటి నొప్పులు రావడంతో రాత్రి వేళ 108 అంబులెన్స్ కు ఫోను చేయగా.. అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరు కోగా, ఆమెకి పురిటి నొప్పు లు ఎక్కువ అవడంతో ఆసుపత్రి కి తరలిస్తుండగా, మార్గ మధ్యలో.. దేవాయి పల్లి గ్రామ సమీపంలో, ఆమెకు అంబు లెన్స్ లోనే ప్రసవం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సిబ్బంది సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డలను కాపాడినారు. రెండవ కాన్పు (మిగతా 2లో)



### ఓటింగ్ యంత్రాలు

# ట్యాంపరింగ్ చేయబడవు

### - జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

ఎన్నికలలో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.) ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, (మిగతా 2లో)




# ప్రధాని మోదీని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే సూర్య నారాయణ

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త ప్రధాన మంత్రి నరేంద్ర మోడిని కలిశారు. తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి,కిషన్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల బృందం బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేక సమావేశం (మిగతా 2లో)



# కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా మార్చాలి

## - రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




కామారెడ్డి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చాలని విద్యార్థి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ., జిల్లా అభివృద్ధిలో భాగంగా విద్యారంగాన్ని మరింత పటిష్టం చేయాలని అన్నారు సౌత్ క్యాంపస్ ను కామారెడ్డి జిల్లా యూనివర్సిటీగా ఏర్పాటు చేయాలన్నారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ, మెడికల్, నర్సింగ్, లా కాలేజీ , కేంద్రీయ విద్యాలయ, టిటిసి, బీఈడీ, ఎంఈడి, దోమకొండ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, జిల్లా కేంద్రంలో మహిళ డిగ్రీ కాలేజ్, ఏర్పాటుచేసి విద్యాభివృద్ధి జరిగేలా చూడాలన్నారు.ఇవే కాకుండా కామారెడ్డి పట్టణ సమస్యలైన మార్కెట్లో రైతుల నుండి వసూలు చేసే తైబజార్ పన్ను ఎత్తివేయాలి అన్నారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ షెడ్ల నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సెకండ్ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టాలని తదితర డిమాండ్లు చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే తన సొంత మేనిఫెస్టో ద్వారా విద్యాభివృద్ధి చేస్తానని చెప్పిన విషయంలో ఉన్నటువంటి ప్రొఫైల్స్ పాఠశాలను ప్రభుత్వ మోడల్ స్కూల్ గా తీర్చిదిద్ది వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలని కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా క్యాన్సర్ ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఇద్దరు జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నా రు. ప్రోటోకాల్ సమస్యను తెరమీదకి తీసుకువచ్చి అభివృద్ధిని అడ్డుకుంటామంటే ఇద్దరు నాయకుల్ని కామారెడ్డి జిల్లా ప్రజలు సహించేది లేదని స్పష్టం చేశారు.రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ కన్వీనర్ జగన్నాథం, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ధిరాములు, ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల్, సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కొత్తపల్లి మల్లన్న, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాం, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గంగారం, బీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్ ఎన్ ఆజాద్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు ఐరేని సందీప్, బి వి ఎం రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విటల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సతీష్, జి వి ఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్, నాయకులు మణికంఠ, భరత్, టింకు, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

### వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అర్‌డివో ,మార్కెట్ కమిటీ చేర్ పర్సన్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం లోని తిమ్మారెడ్డి గ్రామంలో బుదవారం వరి కొనుగోలు కేంద్రాన్ని అర్ డి వో మన్నె ప్రభాకర్ మార్కేట్ కమిటి చైర్ పర్సన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి పరిశీలించారు.సందర్భంగా ఆయన మాట్లాడారు రైతులు వరి కొనుగోలు కేంద్రంలో తరుగు పేరుతో ఎలాంటి ఆకతవకలు జరగకుండా చూదాలని తెలియజేశారు.ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడారు.ప్రభుత్వం క్వింటాల్ కి ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇస్తుంది అని అన్నారు.అలాగే సన్న రకానికి 500 రూపాయల బోనస్ కూడా ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్య క్రమం లో ఎల్లారెడ్డి ,మాజీ జడ్పిటిసి సామెల్, మాజీ ఎంపీటీసీ శాఖవత్ అలీ, మాజీ ఎంపిటిసి సంతోష్, మైనారిటీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ గఫర్, బిక్కనూరు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహాలను జరపడం చట్టరీత్య నేరం

**సూర్య రెంజల్**



సమాజంలో బాల్య వివాహాలను జర పడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ ఇన్చార్జి సూపర్వైజర్ సౌజన్య అన్నా రు. రెంజల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యంలో బుధవారం బాల్య వివాహ విముక్తి భారత్ అనే కార్యక్రమం పై విద్యార్థులకు అవగాహన కల్పించి, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేపట్టి, ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బాల్య వివాహాలు జరపడం చట్ట రీత్యా నేరం అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పిల్లలలో తొందరగా వృద్ధాప్యం తొందరగా వచ్చి, అనారోగ్యానికి గురవుతారని ఆమె పేర్కొన్నారు. 14నుండి 18సంవత్సరాల వయస్సులో పిల్లలు ఎదగరని వారికి వివాహం జరిపించాలని ఆలోచనలను ప్రజలలో తొలగిపోవాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన చేపట్టాలంటే 1098కు ఫోన్ చేయాలని లేదా దగ్గర్లోని అంగన్వాడి కార్యకర్తలకు తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా ప్రిన్సిపల్ శ్యామల, చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ ముజాహిద్, అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రాజ్యలక్ష్మి,రజిత, ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు తదితరులు ఉన్నారు.

### విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సీనియర్ న్యాయవాది ఖాసింపై జరిగిన భౌతిక దాడిని కామారెడ్డి జిల్లా బాన్సువాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ మూర్తి ఖండించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి మాట్లాడుతూ., న్యాయవాదిపై దాడికి దిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు న్యాయ సహాయం అందిస్తున్న న్యాయవాదులపై దాడులు జరపడం సమంజసం కాదని, న్యాయవాదులపై దాడులు జరగకుండా కఠిన చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రమాకాంత్, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, ఖలీల్, మొగులయ్య, హమీద్,అయ్యాల ఆనంద్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

### 27 వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీ (62) మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షుడు, రెడ్ క్రాస్ డివిజన్ సెక్రెటరీ ప్రభుత్వ ఉపాధ్యాయులు జమీల్ 27వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ., ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులను నిర్వహించడమే కాకుండా సామాజిక సేవలో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు సహాయ సహకారాలను అందిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు జమీల్ సేవలు అభినందనీయమని వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ప్రభుత్వ ఉద్యోగులు రక్తదానానికి ముందుకు రావాలని, 27వ సారి రక్తదానం చేసినందుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, సలహాదారులు వెంకటరమణ పాల్గొన్నారు.

### పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

**సూర్య , నాగిరెడ్డి పేట**




నాగిరెడ్డి పేట్ మండల కేంద్రం లోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు బుదవారం పచ్చదనం పరిశుభ్రత పై మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూషన్ వారోత్సవాల్లో భాగంగా పచ్చదనం పరిశుభ్రత పై విద్యార్థులు ర్యాలీ జరిపారు. అనంతరం పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత, చెట్ల పెంపకం అంశాలపైన విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్ రెడ్డి, ఉపాధ్యాయులు సబాత్ కృష్ణ , రాము , అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్ధులకు శక్తి వనరులపై వ్యాసరచన పోటీలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల స్థాయిలో తరగని శక్తి వనరులు అనే అంశంపై 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో స్థానిక జీవదాన్ హై స్కూల్ విద్యార్థిని జె సాహిత్య ప్రథమ స్థానం, జడ్.పి.హెచ్.ఎస్ అడవి లింగాల్ విద్యార్థిని ఏ నాగలక్ష్మి ద్వితీయ స్థానం, తెలంగాణ మైనార్టీ స్కూల్ విద్యార్థిని సిచ్ అక్షర తృతీయ స్థానం పొందినట్లు గా మండల విద్యాశాఖ అధికారి ఏదుగని వెంకటేశం ప్రకటించారు

### సెమిస్టర్ పరీక్షలను పర్యవేక్షించిన వైస్ ఛాన్సలర్

**సూర్య కామారెడ్డి**



సాందీపని డిగ్రీ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలను పర్యవేక్షించిన తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ టి. యాదగిరిరావు , రిజిస్ట్రార్ ఏం యాదగిరి కామారెడ్డి పట్టణంలో శాంతి పని కళాశాలలో జరుగుతున్న డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థి విద్యార్థులు హాజరు శాతాన్ని పరీక్షలు జరుగుతున్న తీరును అక్కడ ఉన్న ఇన్విజిలేటర్స్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు జరుగుతున్న అన్ని హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెమిస్టర్ పరీక్షల్లో విద్యార్థులు 100% మార్కులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఫైనల్ సెమిస్టర్ పరీక్షలు కూడా ముఖ్యమని ఆయన అన్నారు. ఆయనతోపాటు సందీప్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### లిఫ్ట్ పనులను పరిశీలించిన మాజీ జడ్పి చైర్మెన్

**సూర్య మాక్లూర్**



లిఫ్ట్ ఇరిగేషన్ పనులను మాజీ జడ్పి చైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు బుధవారం పరిశీలించారు. మండలంలోని లక్మాపూర్ లిఫ్ట్ నుండి బొంకన్ పల్లి గ్రామానికీ చేపడుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది.పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు భానుప్రకాష్,దివ్యభారతి,రైతులు శ్యాం రావు,లక్ష్మణ్,రమణ గౌడ్,రమణ రావు,గోపాల్,అమృత్, ప్రమోద్,సంపత్,సాగర్,సుదర్శన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

### ఉసిరి చెట్టు కింద భోజనాలు చేయడం ఆరోగ్యానికి మేలు

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉసిరి చెట్టు కింద వనభోజనాలను చేశారు.హిందూ సాంప్రదాయాల ప్రకారం కార్తీక మాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని,పరమ పవిత్రమైన ఈ మాసంలో ఉసిరి చెట్టుకింద ఒక్కపూటయినా భోజనం చేయడం, శ్రేయోస్కరమని ఉసిరి చెట్టును పూజించడం ఎంతో మేలన్నారు.ఉసిరి లో ఉండే అద్భుతమైన ఔషధ గుణాలు ఉసిరి ఆరోగ్యానికి సంజీవిని లాంటిదని దాని భక్తులు పేర్కొన్నారు.

## పథకాల అమలు, కాంగ్రెస్ కార్యకర్తలపై

# దాడులు, అక్రమ కేసులపై చర్చకు సిద్ధమా

### - 10ఏళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు

### - డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**సూర్య, నిజామాబాద్ బ్యూరో :**

గత ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ కార్యకర్తలపై తమ వద్దకు సమస్యలో గురించి వచ్చిన ప్రజలపై దాడులు చేయించిన ఘనత ప్రశాంత్ రెడ్డిదని డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయిస్తుందని ఆ పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ గాందేయవాదంతో ముందుకు వెళ్లే పార్టని ఏ రోజు కూడా టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు గాని వాగ్వాదాలకు గాని వెళ్లలేదని వెల్లడించారు. బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టలేదని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆర్మూర్ జీవన్ రెడ్డి, బాల్కొండ ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్ ఎన్ని రకాలుగా ఎంతమందిపై అక్రమ కేసులు పెట్టారో ఎంతమంది కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేయించారు తమవద్ద జాబితా ఉందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క టీఆర్ఎస్ కార్యకర్తపై అక్రమ కేసులు, దాడులు జరగలేదని వీటిపైన ఎప్పుడు నిర్ణయించిన బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మానాల మోహన్ రెడ్డి టీఆర్ఎస్



నాయకులకు సవాల్ చేశారు. ఆర్మూర్ లో ఒక సర్పంచ్ ను తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపిన నీచ చరిత్ర జీవన్ రెడ్డిదని, అదేవిధంగా ప్రశాంత్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం మానాల గ్రామంలో దసరా పండుగ రోజున యువకులు తోపులాటలు చేసుకుంటే దానిని రాజకీయం చేసి ఎస్సీ ఎస్టీ కేసు పెట్టించిన నీచ చరిత్ర నీదని అన్నారు. పాలెం గ్రామానికి వెళ్ళినప్పుడు ఒక రైతు మా గ్రామానికి పని కావాలని మీ దగ్గరికి వస్తే మీ దగ్గర ఉన్న అనుచరులతో అతనిపై కేసులు పెట్టించి జైల్లో పెట్టి నీవాళ్లతో కొట్టించిన చరిత్ర ప్రశాంత్ రెడ్డిదని, ముప్కల్ గ్రామంలో తండ్రి కొడుకులపై గంజాయి కేసు పెట్టించిన ఘనత ప్రశాంత్ రెడ్డి అని, బాల్కొండ గ్రామంలో ప్రశాంత్ రెడ్డి ఇఫ్తార్ విందుకు వస్తున్న సందర్భంలో తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన మైనారిటీ సోదరులపై అక్రమ కేసులు పెట్టించాడని, 10 సంవత్సరాలు రౌడీయిజం దౌర్జన్యాలు చేసిన ప్రశాంత్ రెడ్డి అక్రమ కేసులు వేధింపుల గురించి మాట్లాడడం చూస్తుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని మానాల మోహన్ రెడ్డి దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజా పాలన నడుస్తుందని కానీ టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాక్షస పాలన నడిచిందన్నారు. గత 25 రోజులుగా ప్రశాంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు అబద్ధాలు ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని, కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ ఇవ్వదనిచెప్పడం ద్వారా ఎంతో మంది రైతులు భయాందోళనకు గురై వడ్లను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు బోనస్ వస్తున్న సందర్భంలో రైతులు నష్టపోయామని బాధపడుతున్నారని, బాధకు టిఆర్ఎస్ నాయకులు కారణం కాదా మోహన్ రెడ్డి ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దీక్ష దివాస్ అనేది ఒక దొంగ దీక్షగా ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రావడానికి ఎంతోమంది యువకులు ప్రాణాలు అర్పించడంపై సోనియా గాంధీ స్పందించి రాష్ట్రం ఏర్పాటు చేసిందని ఆయన వెల్లడించారు. విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్ జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నర్సింగ్ రావు, నాయకులు సాయికుమార్ పాల్గొన్నారు.

## స్వంత డబ్బులతో విద్యుత్ స్తంభాలు, సిమెంట్ పైపులు అందజేస్తానని

# హామి ఇచ్చిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో బుదవారం రోజున ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు రేపల్లె వాడ గ్రామానికి వెళ్ళి గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నరు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ లు ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడారు,గ్రామ ప్రజలు తమ ప్రధాన సమస్య తాగు నీరు అయినటువంటి విషయం తెలియజేశారు.దాంతో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ,ఎమ్మెల్యే మదన్ మోహన్ తో మాట్లాడి త్వరలో నీటి సమస్య, తో పాటు గ్రామ బిటీ రోడ్డు కు నిధులు



మంజూరు అయిన విషయం తెలిసిందే ,బీటి రోడ్డు పనులు త్వరగా జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాలు కావాలని, పంట పొలాలకు వెళ్లే దారి వర్షానికి నీటితో మునిగిపోయి నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారుతుందని తెలియజేశారు. గ్రామస్తుల సమస్య మేరకు విద్యుత్ స్తంభాలు , సిమెంట్ పైపులు తన సొంత డబ్బులతో ఇప్పిస్తామని హామీ ఇచ్చి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ. తెలిపారు అనంతరం గ్రామ ప్రజలు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ కు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సాయిరాం, గ్రామ అధ్యక్షులు యాదయ్య, మాజీ ఎంపీటీసీ శకవత్ అలి, మాజి ఎంపిటిసి సంతోష్, సాతెల్లి గ్రామ అధ్యక్షులు నాగరాజు, సబ్దల్పూర్ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ, పిట్ల వెంకట్రాములు, కుమ్మరి ప్రవీణ్, పిట్ల పోచయ్య, బెస్త లక్ష్మణ్, కృష్ణ, రాఖి, రాజు, తదితరులున్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టివేత

**సూర్య రెంజల్**

నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తాహసిల్దార్ శ్రవణ్ కుమార్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయం చౌరస్తాలో వాహన నియమ నిబంధనను అతిక్రమిస్తూ ఇసుకకు ఉపయోగిస్తున్న ట్రాక్టర్లను వెహికల్ ఇన్స్పెక్టర్ పట్టుకొని, పంట పొలాలలో ఉపయోగించవలసిన ట్రాక్టర్లను ఇసుక రవాణా కొరకు ఉపయోగించడం చట్ట విరుద్ధమని కావడంతో వాటిని పట్టుకొని అప్పగించినట్లు ఆయన తెలిపారు. రెండు ఇసుక ట్రాక్టర్లను రెంజల్ ఎస్ఐ సాయన్న సమక్షంలో పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీలు ఆర్ఐ రవికుమార్, రోడ్డు రవాణా పోలీసులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో ప్రహరీ గోడకు పిల్లర్స్ వేయడం ప్రారంభం

**సూర్య కామారెడ్డి**



స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్యాట మీద ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరి గోడ నిర్మాణం కొరకు అడిగిన వెంటనే నిర్మాణం చేస్తానని మాట ఇవ్వడంతో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం భవానిపేట్ గ్రామంలో ప్యాట మీద ఎస్సీ కమ్యూనిటీ మాల సంఘ భవనము చుట్టు ప్రహరి గోడకి పిల్లర్స్ గుంతలు తీయడం ప్రారంభిం చడం జరిగిందని ప్యాట మీద ఎస్సీ మాల సంఘ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్షన్ సమయంలో మా యొక్క ఎస్సీ కమ్యూనిటీ మాల సంఘ భవనము చుట్టూ ప్రహరి గోడ కట్టించాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి గారిని అడిగిన వెంటనే నిర్మాణ పనులు చేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాటతో ప్రహరి గోడకి సంబంధించిన సామాగ్రిని తెప్పించి బుధవారం రోజున ప్రహరీ గోడకి పిల్లర్స్ గుంతలు వేయడం జరిగిందని త్వరలోనే ప్రహరీ గోడ కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అడిగిన వెంటనే ప్రహరి గోడకి సహాయ సహకారాలు అందించిన స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి గారికి ప్యాట మీద మాల సంఘం తరపున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి అధ్యక్షులు దోమకొండ స్వామి, బీజేవైఎం కార్యదర్శి పోతరాజు రాజేష్, మండల ఉపాధ్యక్షులు నాతి వెంకట్ గౌడ్, భూత్ అధ్యక్షులు మెకానిక్ స్వామి, మంగలి వెంకట్, మాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## జనవరి 5,6,7 తేదీల్లో దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభలు

**సూర్య, నిజామాబాద్ బ్యూరో**

అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభలు జనవరి 5,6, 7 తేదీల్లో జరుగుతున్నాయని జిల్లా అధ్యక్షులు కమలాపురం రాజన్న తెలిపారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐడిఆర్ఎం రెండవ జాతీయ మహాసభల కరపత్రాలు సంఘం నాయకులు కమలాపురం రాజన్న,పి నర్సింగరావు, ఎం నరేష్, ఎస్ శ్రీనివాస్, కుషాల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కమలా పురం రాజన్న మాట్లాడుతూ అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం యొక్క రెండవ జాతీయ మహాసభలు తెలంగాణలోని హైదరాబాద్ నగరంలో 2025 జనవరి 5,6,7 తేదీలలో రెండు జాతీయ రెండో మహాసభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహాసభలకు ప్రముఖ రచయిత, జర్నలిస్ట్ మల్లెపల్లి లక్ష్మయ్య, డాక్టర్ గోపీనాథ్ ల నేతృత్వంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహాసభలలో దళితులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను హక్కుల కోసం చేయాల్సిన కర్తవ్యాలను మననం చేసుకొని జాతీయ మహాసభల లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. మమహాసభలకు ప్రజలు పెద్ద ఎత్తున కదలి జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**సూర్య, బీబీపేట్**

బీబీపేట్ మండల కేంద్రం లో టి ఎస్ ఎన్ ఆర్ జిల్లా పరిషత్ బాలుర హాయ్ స్కూల్ చెందిన విద్యార్థిని విద్యార్థులు తుమ్మ అర్జున్, ప్రణయ్ సాయి, డ్యావల కార్తీక, సాంద్రశిబి , అండర్ 14 హాకీ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీలలో ఈనెల 29 30 డిసెంబర్ ఒకటో తారీఖున హుజురాబాద్ లో జరిగే పోటీలకు ఎంపికైనందులకు మా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్తుల బృందం తరపున అభినందించడం జరిగింది. ఇందులో పిడి ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

